క్లుప్తంగా

అన్నదాతలను ఆదుకోవాలి



కల్వకుర్తిరూరల్: అకాల వర్షాలకు మండలంలో చేతికొచ్చిన వరిపంట పూర్తిగా దెబ్బతినిందని బీసీ సంఘం జిల్లా కార్యదర్శి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కురుమిద్ద, తోటపల్లి, తుర్కలపల్లిలో పర్యటించారు. వందల ఎకరాలలో వరిపంట వర్షానికి నేలకొరిగిందన్నారు. మండలంలోని కురుమిద్దెలో రైతు ఆంజనేయులుకు చెందిన 4 ఎకరాల వరితో పాటు పక్కనే ఉన్న మరికొందరి రైతుల వరిపంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో మంగళవారం సర్పంచ్ దార్ల కుమార్ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రామచంద్రి, అంజయ్య, జగన్ తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుకు దరఖాస్తు చేసుకోండి

పెంట్లవెల్లి: మండల రైతులు ఆయిల్‌పాం సాగు కోసం ఉద్యానవన కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఈ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంక్ అకౌంట్, భూమి ఆర్‌ఓఆర్ జిరాక్స్‌లు, ఫొటో దరఖాస్తుతో పాటు సమర్పించాలని తెలిపారు.

11న షిరిడీసాయి ఆలయ వార్షికోత్సవం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని షిరిడీసాయి బాబ ఆలయ వార్షికోత్సవం 11న నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ బలరాం కృష్ణ మంగళవారం తెలిపారు. అదేరోజు ఉదయం సుప్రభాతసేవ, గణపతిసేవ, క్షీరాభిషేకం, సత్యనారాయణ వ్రతం, మధ్యాహ్నం మంగళహారతి, రాత్రి భజనలతో పల్లకీసేవా కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు శివయ్య, ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

స్వర్ణకారుల సంఘం సభ్యత్వ నమోదు



కొల్లాపూర్: స్వర్ణకారుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం పట్టణంలో చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రచారి మాట్లాడుతూ.. స్వర్ణకారులు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్, యాదగిరి, వేణాచారి, వీరాచారి, నాగేంద్రచారి, రాము, కేశవాచారి, రమేష్, బ్రహ్మం, జంగాచారి ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చారకొండ: మండలంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలందించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ భీమానాయక్ అన్నారు. మంగళవారం మండల పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి సమస్యలు, డాక్టర్లు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చేవారికి తక్షణ వైద్యం అందించాలన్నారు. మండల వైద్యాధికారి మంజు భార్గవి, వైద్య సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు ఝాన్సి, చారి, వైద్య సిబ్బంది ఉన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి

కోడేరు: డీలర్లు సమయపాలన ప్రకారం రేషన్ దుకాణాలను తెరిచి ఉంచాలని తహసీల్దార్ మల్లికార్జున్‌రావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సరుకులు పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ శ్రీనివాసులు, రమణ, శక్రు తదితరులు పాల్గొన్నారు.

జామె మసీద్ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: పట్టణంలోని జామె మసీద్ కమిటీ అధ్యక్షుడిగా ఖాజా చావుష్ నియమితులయ్యారు. కమి టీ ఎన్నిక కోసం ముస్లిం మత పెద్దలు ముష్రఫ్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా మహబూబ్‌అలీతో పాటు 9మంది సభ్యులను ఏ ర్పాటుచేశారు. మసీద్ కమిటీ అధ్యక్షుడిగా ఖాజా చావుష్, ప్రధాన కార్యదర్శిగా యాసిన్‌ను నియమించినట్లు మంగళవారం ప్రకటన ద్వారా వెల్లడించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు మహబూబ్‌అలీ నియామక పత్రాలు అందించారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికల ప్రతిభ



అశ్విని



వెన్నెల



కల్పన

తాడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బాలికల హవా కొనసాగింది. 89 మంది పరీక్ష రాయగా 67శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కోడెల అశ్విని ఎంపీసీలో 900 మార్కులు, కొమ్ము వెన్నెల 901, బీ.కల్పన బీపీసీలో 901 మార్కులు సాధించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ



గాయత్రి

తెలకపల్లి: మండల గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం సింధు 972, గాయత్రి 953, ప్రసన్న 952, బైపీసీలో గాయత్రి 963, శిరీష 954, మీనాక్షి 954, అనూష 954, ఏ.మమత 954 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో పారిజాత 458, రాధిక 452, భానుమతి 451, అనురాధ 451, బైపీసీలో కీర్తన 425, మహాలక్ష్మి 418, కల్పన 411, అఖిల 411 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయిలత తెలిపారు. మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర కళాశాలలో, రాకొండ కస్తూర్బా గాంధీ కళాశాల, ఆర్‌సీ రెడ్డి జూనియర్ కళాశాలలో లావణ్య 964, శిరీష 913, శ్వేత 867, శివకుమార్ 424 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

తిమ్మాజిపేటలో..



మమత



వరలక్ష్మి

తిమ్మాజిపేట మండల ప్రభుత్వ కళాశాలలో బైపీసీ–2లో మమత 943, వరలక్ష్మి ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో 447 మార్కులు సాధించారు. సీఈసీ–2 శ్రావణి 893 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం 88శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 89శాతం ఉత్తీర్ణత సాధించారు.



రహిమన్న



శ్రీనిధి

కోడేరు: కోడేరు ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 87మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 71మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ప్రవళిక 436, బైపీసీలో మౌనిక 367, సీఈసీలో అక్షయ432, ఎంఈసీలో శ్రీజ 428 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 71మంది విద్యార్థులు పరీక్ష రాయగా 47మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో శ్రీనిధి 842, బైపీపీలో పల్లవి 931, సీఈసీలో దినేష్ 817, ఎంఈసీలో శ్రీధర్ 824 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమాయత్ర తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 66మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 35మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో రహిమన్న 918మార్కులు, ఎంపీసీలో నర్మద 861, హెచ్ఈసీలో శైలజ 685, సీఈసీలో 644 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శేఖర్ తెలిపారు. బీసీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో 73మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 71మంది, ద్వితీయ సంవత్సరంలో 71మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 65మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

గురుకులాల్లో ఉత్తమ రిజల్ట్



భూమిక



ఉజ్వల

కల్వకుర్తి టౌన్: గురుకులాలలో ఈస్ట్ రీజియన్ పరిధిలోని నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఈస్ట్ రీజియన్ అధికారి (ఆర్సీఓ) వనజ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రీజియన్ పరిధిలో మొదటి సంవత్సరంలో 71.75 శాతం, ద్వితీయ సంవత్సరంలో 89.47 శాతం ఫలితాలను సాధించామని తెలియజేశారు. మరింత మంచి ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను విద్యాసంవత్సరం ప్రారంభం నుండే శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ద్వితీయ సంవత్సరంలో భూమిక బైపీసీలో 967మార్కులు, మోడల్ హైస్కూల్ చెందిన ఉజ్వల బైపీసీలో 950మార్కులు సాధించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరానికి చెందిన 130మంది విద్యార్థులకు కేవలం ఆరుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. మోడల్ హైస్కూల్‌లో 105మంది విద్యార్థులకు 55మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీలో 53మంది విద్యార్థులకు 37మంది ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 80మంది విద్యార్థులకు 38మంది ఉత్తీర్ణతను సాధించారు. మొదటి సంవత్సరంలో 38శాతం మాత్రమే ఉత్తీర్ణతను సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ రెండో సంవత్సరంలో 60మంది విద్యార్థులకు 22మంది ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. మోడల్ హైస్కూల్‌లో 119మంది విద్యార్థులకు 54మంది ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ పుష్పలత తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 32మంది విద్యార్థులకు 18మంది ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. రెండో సంవత్సరంలో 45శాతం ఉత్తీర్ణతను సాధించారు.

గురుకులంలో తగ్గిన ఉత్తీర్ణత శాతం

లింగాల: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గింది. ప్రథమ సంవత్సరంలో 77 మంది పరీక్షలు రాయగా 54 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 75 మందికి 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వినోద్‌ఖన్నా తెలిపారు. ఒకేషనల్ కోర్సులో ప్రథమంలో 90 శాతం, ద్వితీయంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రథమ సంవత్సరంలో 43 మంది పరీక్షలు రాయగా 25 మంది, ద్వితీయంలో 28 మందికి గాను 13 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ శారద తెలిపారు.



పవన్

అమ్రాబాద్: మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 108 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 104 మంది పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పవన్ 900 మార్కులు సాధించాడు. పదర మండలం రాయలగండి కస్తూర్బా విద్యాలయంలో ద్వితీయంలో 40 మంది విద్యార్థులకు 30 మంది ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరంలో 39 మంది పరీక్షలు రాయగా 20 మంది ఉత్తీర్ణత సాధించారు.

కుడికిల్ల విద్యార్థి ప్రతిభ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్లకు చెందిన కొండ్ర అఖిల్ భద్రాద్రి కొత్తగూడెంలోని బాలుర గురుకుల కళాశాలలో ఒకేషనల్ కోర్సుకు చెందిన ఏసీపీ విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇంటర్ ఫలితాలలో 990 మార్కులు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వంగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 94.7శాతం, ప్రథమ సంవత్సరంలో 59శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో లావణ్య 894 మార్కులు సాధించగా, బైపీసీలో పూజిత 890 మార్కులు సాధించించారు.

కామర్స్‌లో జిల్లా టాపర్‌గా మల్లేష్



ఇదే కళాశాలలో సీఈసీ గ్రూప్ చదివిన మల్లేష్ కామర్స్ సబ్జెక్టులో 99 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణమని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, లెక్చరర్ రాజేష్ తెలిపారు.



అనూష



చందన



మౌనిక

బల్మూర్: కేజీబీవీ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో వంద శాతం ఉతీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో 25 మందిలో 22, సీఈసీ ప్రథమ సంవత్సరంలో 32 మందిలో 26, ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో 39 మందిలో 36 మంది ఉతీర్ణత సాధించినట్లు ఎస్ఓ లలిత వెల్లండించారు. ద్వితీయం ఎంపీహెచ్‌డబ్ల్యూలో అనూష 932, సీఈసీ ప్రథమ సంవత్సరంలో చందన 417, ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో మౌనిక 444, ద్వితీయ సంవత్సరం సీ ఈసీలో బాలామణి 899 మార్కులు సాధించారు. కొండనాగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణే ష్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 748, మనీష్ బైపీ సీ ద్వితీయంలో 885, భానుప్రసాద్ బైపీసీ ప్రథమ 363, నందిని ఎంపీసీ ప్రథమ 355, స్నేహ బైపీసీ ప్రథమ 349 మార్కులతో ప్రతిభ కనబర్చారు.



ఎ.లావణ్య



మానస



జె.సతీష్‌కుమార్

బిజినేపల్లి: పాలెం వేంకట్వేర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో లావణ్యకు 985, జీ.శివ బైపీసీలో 982 మార్కులు సాధించారు. పాలెం కళాశాలలో ఈఅండ్‌టీలో మునావర్‌కు 950, అంజలీకి అకౌంటెన్సి అండ్ టెక్నీషియన్‌లో 936, మొదటి సంవత్సరం ఎంపీసీలో మానసకు 462, సతీష్ ఈఅండ్‌టీలో 443 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడు తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన పావని ఎంపీహెచ్‌డబ్ల్యూ–2లో 972, కవిత సీఈసీ–2లో 945, రాజేశ్వరి ఎంపీహెచ్‌డబ్ల్యూ–1లో 487, సంధ్య సీఈసీ–1లో 439 మార్కులు సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలిపారు.



లత



కల్యాణి

కొల్లాపూర్: ఆర్ఐడీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. సెకండియర్ ఎంపీసీ లత 937, బైపీసీలో ఐశ్వర్య 880, సంధ్య 810, సీఈసీలో లక్ష్మి 784 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఫలితాల్లో కళాశాలకు చెందిన సీఈసీ విద్యార్థిని కల్యాణి 453 మార్కులు సాధించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

వెల్దండ: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ విజయ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో డీఎంఎఫ్ ద్వారా రూ.35లక్షలు మంజూరు చేశారన్నారు. రాచూర్, చెదురుపల్లి, నారాయణపూర్, కొట్ర, ఎంజీ తండా, వెల్దండలో రూ.5లక్షల చొప్పున సీసీరోడ్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ శాంతి, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్యయాదవ్, కదురామ్‌నాయక్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

ఉప్పునుంతల: ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని తాడూర్‌లో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి ట్రాక్టర్‌కు నంబర్‌ప్లేట్ తప్పని సరిగా ఉండాలన్నారు. ట్రాక్టర్ ముందు, వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయించాలని, వాహనాలకు ఇన్సూరెన్స్‌తో పాటు డ్రైవర్ లైసెన్సు ఉండాలని సూచించారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో గ్రామంలోని ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో అవసరమని, ఇందుకు గ్రామంలోని దాతలు సహకరించాలని ఎస్ఐ కోరారు. కార్యక్రమంలో సర్పంచు అలువేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూంలు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కల్వకుర్తిరూరల్: అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఇందిరానగర్ కాలనీవాసులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాబిదేవ్ మాట్లాడుతూ ఇళ్ల కోసం దరకాస్తు చేసుకున్న వారి విషయంలో సర్వే చేసిన సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించి అర్హులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇందిరానగర్‌లో రెండు అంతస్తుల ఇళ్లు ఉన్నా, వేరే గ్రామానికి చెందిన వ్యక్తికి లక్కీ డ్రాలో ఇల్లు వచ్చిందన్నారు. కాలనీలో రోజువారి పనులు చేసుకుంటూ 30ఏళ్లుగా నివసిస్తున్న తమకు ఇళ్లు, ప్లాట్లు ఏమీ లేవని, ఈ లక్కీ డిప్‌లో ఇళ్లు కేటాయించడం వల్ల తమకు అన్యాయం చేశారన్నారు. లక్కీ డ్రాలో వచ్చిన వారి వివరాలను సేకరించి మరో సారి విచారణ చేస్తే అన్ని విషయాలు వెలుగు చూస్తాయని అన్నారు. అనంతరం తహసీల్దార్ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి



తెలకపల్లిలో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు



కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యదర్శులు

తెలకపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు శివశంకర్ డిమాండ్ చేశారు. కార్యదర్శులు చేపట్టిన సమ్మె మంగళవారానికి 12వ రోజుకు చేరింది. బీఎస్పీ నాయకులు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. వెంటనే వారిని రెగ్యులర్ చేసి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, బాల్‌నాగయ్య, సుల్తాన్, మల్లేష్, రాజేష్, ప్రవీణ్, భాస్కర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేసి అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్దకు వెళ్లారు. అక్కడ మానవహారం నిర్వహించారు. వీరికి యూటీఎఫ్, తెలంగాణ జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించారు.

అకాల వర్షానికి తడిసిన వరిధాన్యం



వెల్దండ మండలం రాఘయపల్లిలో తడిసిన వరిధాన్యం

వెల్దండ: మండలంలోని రాఘయపల్లిల్లో మంగళవారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. దీంతో పెద్దాపూర్, రాఘయపల్లి, గొల్లోనిపల్లి తదితర గ్రామాలకు చెందిన దాదాపుగా 20మంది రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా రైతులకు ఉపయోగం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పంటలను పండిస్తే చివరి విక్రయించడానికి వెళ్లిన రైతులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు ఆరోపించారు.



వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించిన వీఓఏలు



కల్వకుర్తిలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట బైఠాయించిన వీఓఏలు

కల్వకుర్తి: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 23 రోజులుగా వీఓఏలు సమ్మె బాట పట్టారు. మంగళవారం నియోజకవర్గంలోని 7 మండలాల పరిధిలో పనిచేస్తున్న వీఓఏలు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్క వీఓఏకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్‌చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆంజనేయులు, దేవయ్య, హనుమంతు నాయక్, మల్లేష్‌గౌడ్, రాణి, స్వప్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో వీఓఏల సమ్మె కొనసాగుతుంది. కార్యక్రమంలో మాధవి, బాలకృష్ణ, మురళీ, వెంకటయ్య, వసంత పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

మన్ననూర్: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిరుద్యోగ యువతీ యువకులకు బుధవారం ఉదయం 10గంటలకు మెగా జాబ్ మేళానిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో సుస్థిర ఇన్‌ఫ్రా ప్రాజెక్టు, వరుణ్ మోటార్ మాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సౌజన్యంతో 180 ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ ఆపై అర్హత కలిగిన అభ్యర్థులు 18 నుంచి 28 ఏళ్ల లోపు నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9052323441, 9866019366 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎల్‌ఓసీల పంపిణీ

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లికి చెందిన నవీనకు రూ. 98వేల ఎల్ఓసీ ఆమె తండ్రి నంద్యకు మంగళవారం అందజేశారు. వంగూర్ మండలం జాజాలకు చెందిన అనిల్‌కుమార్‌కు మంజూరైన రూ.12 వేల ఎల్‌ఓసీని ఆయన సోదరుడికి అందజేశారు. పేద కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీ అన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

కల్వకుర్తిరూరల్: మండలంలోని తుర్కలపల్లిలో మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులు రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఎల్లికల్‌లో నర్సరీని పరిశీలించి మొక్కలను హరితహారానికి సిద్ధం చేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీఓ చంద్ర సిద్ధార్థ్, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

యువతను మోసం చేసే ప్రయత్నం

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ బోగస్ అని భారత జాగృతి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గణేష్ మంగళవారం ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను మోసం చేసే ప్రయత్నం ఈ డిక్లరేషన్‌లో దాగి ఉందని పేర్కొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి



చారకొండ: గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని డీఎల్‌పీఓ పండరీనాథ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మర్రిపల్లిలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించుకున్న మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు తదితర వాటిని పరిశీలించారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అధికారులు వీటిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్షించారు. కూలీలను పెంచాలని సూచించారు. వారి వెంట ఎంపీడీఓ జయసుధ, ఎంపీఓ వెంకటేష్, ఏపీఓ వాసుదేవ్, అధికారులు ఉన్నారు.

సత్తాచాటిన 'పద్మావతి' కళాశాల విద్యార్థులు

కందనూలు: ఇంటర్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ బైపీసీలో వైష్ణవి 987, ఎంపీసీలో భాగ్యలక్ష్మి 981, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం. శ్రీహర్ష 448, బైపీసీలో టీ.చందు 422 మార్కులతో ప్రథమ స్థానాల్లో నిలిచారు. రెండో సంవత్సరంలో 28 మందికి 900 పైగా మార్కులు, మొదటి సంవత్సరంలో 27 మందికి 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు అభినందించారు.

రాణించిన 'గీతాంజలి'..

జిల్లాకేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో రూప 466, బైపీసీలో వైష్ణవి 423, రెండో సంవత్సరం ఎంపీసీలో ఆర్.వేణు 987, బైపీసీలో సిద్ధార్థ 984 మార్కులతో టాపర్లుగా నిలిచారు. పరీక్షల్లో రాణించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు సునేంద్ర, ప్రవీణ్, ఉదయ్, ప్రిన్సిపాల్ శరత్, అధ్యాపకులు సన్మానించారు.

ప్రతిభ చాటిన 'రవితేజ'..

ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని రవితేజ జూనియర్ కళాశాల విద్యార్థులు బి. సింధూజ సీఈసీలో 473, ఎంపీసీలో ఎస్.సాయిరాం 461 మార్కులు సాధించగా, రెండో సంవత్సరంలో ఎంపీసీలో దినేష్ 976, సీఈసీలో భరత్‌సాగర్ 975 మార్కులు సాధించారు.

'ఉపాధి' పనులను సద్వినియోగం చేసుకోండి



ఉప్పునుంతల: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు సూచించారు. మండలంలోని తాడూర్‌లో చేస్తున్న పనులను మంగళవారం ఎంపీడీఓ పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం సమయంలో త్వరగా వెళ్లి నిర్ధేశించిన పనిని పూర్తి చేసుకోవాలని కూలీలకు సూచించారు. వ్యవసాయ పొలాల్లో ప్రాధాన్యత గల పనులను చేయించుకోవాలని ఆయన రైతులకు తెలిపారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఏపీఓ ప్రవీణ్ తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. గుంతకోడూరులో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, ఆరోగ్య కిట్లు అందజేశారు. ఇంద్రకల్‌లోని ఊరకుంటలో ఒండ్రుమట్టితీత పనులు చేపట్టామన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా వెంకటరమణ

వంగూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పని చేస్తున్న భీష్మనాయక్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటరమణ మంగళవారం నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న భీష్మనాయక్ కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయానికి బదిలీకాగా, అక్కడ పనిచేస్తున్న వెంకటరమణ మండలానికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలోని తీగలపల్లికి చెందిన దేవరపాగ కాంతమ్మకు రూ.21500, తెలుగు బాలరాజుకు రూ.10వేల చెక్కును సర్పంచ్ శివారెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, బాల్‌రెడ్డి, శివ, శేషయ్య, వెంకటయ్య, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.